**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11.08.2018.**

# <u>మోటారు బైక్‌లను దొంగిలించిన ముగ్గురు నిందితుల అరెస్ట్</u>

***నిందితుల వద్ద నుండి రూ.1.05 లక్షల విలువైన 4 మోటారు బైక్‌లు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్. ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులు కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది. 11. 08. 2018న సిసిఎస్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఉన్న **ముగ్గురు వ్యక్తులను (1) మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి అమ్మ కళ్యాణమండపం వద్ద (2) అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి నందు సీతామారాజు బొమ్మ వద్ద మరియు (3) కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి కనకదుర్గ వారధి** వద్ద మరో వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. విచారణంలో ముగ్గురు వ్యక్తులు వేరువేరుగా నగరంలో పార్కింగ్ చేసిన మోటారు బైక్‌లను మారు తాళాలు ఉపయోగించి చోరీ చేసినట్లు వెల్లడి కావడంతో <u>**ముగ్గురు నిందితుల వద్ద నుండి సుమారు రూ. 1.05 లక్షల విలువైన 4 మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.**</u>

1) పెనమలూరు మండలం, యనమలకుదురుకు చెందిన 21 సం॥ల నిందితుడు 7వ తరగతి వరకు చదివి మానేశాడు. చెడు వ్యసనాలకు అలవాటుపడిన నిందితుడు సులబంగా డబ్బు సంపాదించేందుకు మోటారు బైక్‌లను దొంగిలించాలనుకున్నాడు. ఈ నేపథ్యంలో పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన మోటారు సైకిల్‌ను మారు తాళాలతో దొంగిలించడం జరిగింది.

2) అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి ముత్యాలంపాడుకు చెందిన 59 సం॥ల వ్యక్తి పాత నేరస్థుడు. గతంలో మోటారు బైక్ దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెల్లడం జరిగింది. జైలు నుండి బయటకు వచ్చిన తరువాతన పాత నేరప్రవృత్తిని వదలకుండా తిరిగి మోటారు బైక్‌లను చోరీ చేసేందుకు ఉపక్రమించాడు. ఈ క్రమంలో పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన 2 మోటారు బైక్‌లను దొంగిలించడం జరిగింది.

3) కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి రణధీర్‌నగర్ కట్టకు చెందిన 21 సం॥ల నిందితుడు 9వ తరగతి వరకు చదివి మానేశాడు. మద్యం ఇతర చెడు వ్యసనాలు మరియు చెడు సహవాసాలకు అలవాటుపడిన నిందితుడు డబ్బు కోసం మోటారు బైక్‌ల దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన మోటారు బైక్‌ను చోరీ చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో సిసిఎస్ పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు రూ. 1.05 లక్షల విలువైన నాలుగు మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--